LVPEI
So that all may see
L V Prasad Eye Institute

**పత్రికా ప్రకటన**

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నూతన ప్రాజెక్టులను ప్రారంభించిన ఆరోగ్య మంత్రి శ్రీ హరీష్ రావు

*కిస్మత్ పూరులో షిరీన్, ఎటియన్ & తారా బ్రౌన్ ఐ సెంటర్*

*తెలంగాణా రాష్ట్రానికి పశ్యంతు – ఒక ఆధునిక కంటి రోగనిర్ధారణ సంచార యూనిట్*

**హైదరాబాద్, మే 12, 2022:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) హిమాయత్ సాగర్ దగ్గర కిస్మత్ పూర్లోని తమ గుళ్ళపల్లి ప్రతిభా రావు ప్రాంగణంలో 'షిరీన్, ఎటియన్ & తారా బ్రౌన్ ఐ సెంటర్' అని పేరు పెట్టిన ఒక కొత్త కంటి సంరక్షణా కేంద్రాన్ని ప్రారంభించింది. కేంద్రాన్ని మే 12వ తేదీన తెలంగాణా ప్రభుత్వ ఆర్థిక, ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి, గౌరవనీయులు శ్రీ టి హరీష్ రావు ప్రారంభించారు. కంటి సంరక్షణా కేంద్రంతోపాటు శ్రీ హరీష్ రావు తెలంగాణా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల సేవకు అంకితం చేసిన ఎల్విపిఇఐ 'ఆధునిక సంచార కంటి రోగనిర్ధారణ యూనిట్'ను (ప్లంజెరీ ఫౌండేషన్ ఉదార బహుమతి ) కూడా ప్రారంభించారు.

### షిరీన్, ఎటియన్ & తారా బ్రౌన్ ఐ సెంటర్

'షిరీన్, ఎటియన్ & తారా బ్రౌన్ ఐ సెంటర్' హైదరాబాదులో ఎల్విపిఇఐ నగర శాటిలైట్ తృతీయశ్రేణి కేంద్రం. కేంద్రానికి ప్రధాన మద్దతు దక్షిణ ఫ్రాన్స్ మరియు న్యూజీలాండ్ కు చెందిన దాతల జంట శ్రీమతి సూనా బ్రౌన్ మరియు కీర్తిశేషులు శ్రీ ఎడ్వర్డ్ బ్రౌన్ ఇచ్చారు.

### వేణీ రావు ఫౌండేషన్ సర్జికల్ యూనిట్

కేంద్రంలో మొదటి అంతస్థులో అత్యాధునిక మరియు సమగ్ర శస్త్రచికిత్స సౌకర్యం ఉన్నది. దీనికి సహకారం వేణీ రావు ఫౌండేషన్ (చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపకులు మరియు వేణీ రావు ఫౌండేషన్ స్థాపక ట్రస్టీ శ్రీమతి రత్నా రెడ్డి మరియు ఆమె కుటుంబం ప్రారంభించిన ఒక దాతృత్వ సంస్థ) ఇచ్చింది.

శోధన లాబొరేటరీస్ (డా దుర్గయ్య తోట మరియు కుటుంబం), హెచ్ఈఎస్ ఇన్ఫ్రా ప్రై లిమిటెడ్, మానవీయ డెవలప్మెంట్ & ఫైనాన్స్ ప్రై లిమిటెడ్, హైదరాబాద్ నుంచి పరాశక్తి సిమెంట్, మరియు కోయంబత్తూర్ నుంచి శ్రీ టి పద్మనాభన్ నుంచికూడా కేంద్రం మద్దతును పొందింది.

పచ్చటి ప్రాంగణంలో ఉన్న కేంద్రానికి అత్యుత్తమ శిక్షణ పొందిన మరియు నిపుణులైన ఆఫ్థల్మాలజిస్టులు, ఆప్టోమెట్రిస్టులు, మరియు నేత్ర సంరక్షణా నిపుణులతోకూడిన ఎల్విపిఇఐ బృందం సేవలను ఇస్తుంది. సమగ్ర కంటి పరీక్ష, శుక్లం, కార్నియా, గ్లకోమా, విట్రియో రెటినల్ సర్వీసెస్, రిఫ్రాక్టివ్ సేవలు, రోగనిర్ధారణలు మరియు టెలీకన్సల్టేషన్, మరియు రెటీనా ఇంజెక్షన్లతోపాటు శస్త్రచికిత్స సేవలలో శుక్లం మరియు గ్లకోమా శస్త్రచికిత్సలతో

సహా అన్ని ఆధునిక కంటి సంరక్షణా సేవలను కేంద్రం అందిస్తుంది. కళ్ళద్దాల షాపు విస్తృత శ్రేణి లెన్స్‌లు మరియు ఫ్రేమ్‌లను అందిస్తుంది మరియు దృష్టి మాంద్య సహాయక పరికరాలను కూడా అందిస్తుంది. రాజేంద్రనగర్, గచ్చిబౌలి మరియు పరిసర ప్రాంతాలలోని, మరియు వికారాబాద్ జిల్లా శివార్లలో విస్తరిస్తూ ప్రజలకు ఇంటివద్ద సంరక్షణ అందించబడుతుంది. సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అవసరంలో ఉన్నవారికి సేవలు ఉచితంగా ఇవ్వబడతాయి.

**'పశ్యంతు' - ఆధునిక సంచార రోగనిర్ధారణా యూనిట్**

అనేక కంటి సమస్యలకు, ముఖ్యంగా గ్లకోమా (కంటిలో అధిక ఒత్తిడి) మరియు రెటీనా (మధుమేహ రెటినోపతి)లకు, ఆధునిక రోగనిర్ధారణ మరియు చికిత్స అవసరం. ప్రజలు అనేక సంవత్సరాలపాటు, సంవత్సరానికి అనేకసార్లు నిపుణులను సందర్శించవలసి ఉంటుంది. ఈ సేవలను ప్రజలకు దగ్గరగా అందించడమే తక్కువ ఖర్చుతో కూడిన సంరక్షణా పద్ధతి. జటిలమైన కంటి స్థితులను పరీక్షించడానికి అత్యాధునిక కంటి రోగనిర్ధారణ పరికరాలను గ్రామీణ ద్వితీయశ్రేణి కేంద్రాల పరిధిలోనికి తీసుకువస్తున్న ఎల్విపిఇఐ సంస్థ ఆధునిక సంచార రోగనిర్ధారణా యూనిట్ 'పశ్యంతు'

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ తెలంగాణాలో ప్రారంభించిన 'పశ్యంతు' హైదరాబాదుకు చెందిన ప్లంజెరీ ఫౌండేషన్ ఉదార బహుమతి. అదిలాబాద్, సిద్దిపేట, సిరిసిల్లా, రంగారెడ్డి, మరియు నాగరకర్నూల్ జిల్లాలలోని ద్వితీయశ్రేణి కేంద్రాలను నిర్ణీతసమయంలో సందర్శిస్తూ, అక్కడి సముదాయాలకు వారి ఇంటిముంగిట ఆధునిక కంటి రోగనిర్ధారణ సేవలను అందుబాటులోనికి తీసుకువస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన రోగులకు సేవలు ఉచితంగా అందించబడతాయి.

"గౌరవ అతిథిగా పాల్గొంటున్న శ్రీ హరీష్ రావుగారికి, మరియు మా దాతలందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు. హైదరాబాద్ మరియు తెలంగాణా రాష్ట్రంలోని నగర మరియు గ్రామీణ ప్రజలు ఈ ఆధునిక కంటి సంరక్షణా సేవలనుంచి ప్రయోజనం పొందుతారని మేము విశ్వసిస్తున్నాము," అన్నారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 262 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన

నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.